PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:24 4.6.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

**శిల్పా (E.M.) హైస్కూల్**

(ఆం.ప్ర. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యా సంస్థ)

రాజరాజేశ్వరి గుడి ఎదురువీధి, రెవిన్యూ కాలనీ, నెల్లూరు. ఫోన్: 2330984



S.S.C. 2004 TOWN 1ST

566 / 600

G. Karthik


L.K.G. To X Class

అడ్మిషన్లు జరుగుచున్నవి

### జిల్లా కలెక్టర్, ఎస్పీ, జి.ప. సిఇఓల మార్పుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిర్ణయం

# ఉన్నత స్థాయిలో ఉత్తములుంటేనే క్షేమం!

నెల్లూరు జిల్లా అధికార గణం సమస్తాన్ని పునర్ వ్యవస్థీకరించాలని కొత్త ఎమ్మెల్యేలు తలపోస్తున్నారు. జిల్లా మొత్తం మీద కాంగ్రెస్ శాసన సభ్యులే గెలిచారు ఈసారి. కొమ్మి లక్ష్మయ్య నాయుడు స్వతంత్రుడు అయినప్పటికీ కాంగ్రెస్‌తోనే సంబంధాలు పెట్టుకోవడంతో జిల్లా మొత్తం ఒకే పార్టీ, ఒకే మాట అనే వాతావరణం ఏర్పడుతున్నది. మనకున్న ఎస్పీ, కలెక్టర్, జిప సిఇఓ, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్, వెలుగు నిర్వహణాధికారి వంటి ఉన్నతాధికారులందరూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియమితులైన వారే. పైపెచ్చు వారిలో అధికభాగం ఆనాటి మంత్రి, ఎమ్మెల్యేల కుద్దులో మెలగిన వారు. వీరిని ఇట్లనే



కొనసాగిస్తే, ఆ పాత పరిచయాలతో, ఆ పాత సంబంధాలతో తెలుగుదేశం వాదుల మాట చలామణిలో వుంటుందన్న శంక కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో కలుగుతున్నది. అందువల్ల వీరందరిని కాని, వీరిలో కొందరిని కాని మార్పు చేయక తప్పదన్న భావనలో వున్నారు - ఎమ్మెల్యేలు. కొత్తగా మంత్రిత్వం స్వీకరించిన నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ గారు కూడా ఇంచుమించు అదే అభిప్రాయంతో వున్నట్లు వినికిడి. అత్యంత వివాదాస్పద పరిస్థితులలో మంత్రిత్వ బాధ్యతలు చేపట్టిన తాను రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే తనకనుకూలమైన అధికారులను తెచ్చుకోవడం తప్పనిసరి అని ఆమె భావన.

పైపెచ్చు ఇప్పుడు జిల్లాలో వున్న ఉన్నతాధికారుల పైన కాంగ్రెస్ వాదులకే కాక ప్రజలకు కూడా సదభిప్రాయాలు లేవు. వారిపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు అందుకు కారణం. ఇదివరకు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులంటే సమాజంలో అత్యంత గౌరవ ప్రతిపత్తులు వుండేవి; ప్రత్యేక గుర్తింపు లభించేది. ఇప్పటి తరం అధికారులకు ఆ అర్హత లేదు. వచ్చిన రోజు నుంచి ఎంత జవురుకుని జేబులో వేసుకుందామా అన్న యావ మాత్రమే కన్పిస్తున్నది వీరిలో. ఈ అవినీతి జాఢ్యంతో తాము చేసే తప్పులను కప్పిపెట్టుకోవడానికి అధికారంలో వున్న నేతలకు ఊడిగం చేయడం తప్పనిసరి అవుతున్నది వీరికి. ఆ దుర్లక్షణాలు మన ఎస్పీ, మన కలెక్టర్‌తో సహా ఇంచుమించు జిల్లాలోని ప్రతి అధికారిలో పుష్కలంగా వున్నాయి. ఒకరిద్దరికి మాత్రమే మినహాయింపు.

జిల్లా కలెక్టర్ అనంతరాము గారిపై ఎమ్మెల్యేలు ఒక్కరిలోనూ సదభి



ప్రాయం కన్పించడం లేదు. అందరు ఆయన్ను చులకనగా మాట్లాడుతున్నారు. తెలుగుదేశం హయాంలో ఆయన ప్రవర్తన అందుకు కారణం. అప్పటి మంత్రి, ఎమ్మెల్యేలు గీసిన గిరి దాటే వారు కారాయన. వారికి ఎంత దగ్గరగా మెలిగేవాడో, కాంగ్రెస్ వాదులతో అంత దూరం పాటించేవాడు. అన్యాయం అని తెలిసినా సరే - తెలుగు నేతలు చెప్తే చాలు, కాంగ్రెస్‌వాదుల ఫైళ్ల మీద ఎర్ర గీతలు పెట్టేవాడు. ఒక్కొక్కసారి అన్పించేది - అసలాయనకు స్వంత వ్యక్తిత్వం, ఆలోచన వున్నాయా లేవా అని. ఇంత దిగజారుడుకు కారణం - తెలుగుదేశం పట్ల భక్తి, ప్రేమ అనుకుంటే పొరపాటు.

తరువాయి 6వపేజీలో

**గోల్డ్ ప్యాలెస్**

ది హాల్‌మార్క్ 916 షాపు

జైన్ దేవాలయం ఎదురుగా, మండపాలవీధి, నెల్లూరు.
ఫోన్స్: 2331133, 2333863, Tele-FAX : 2327611.

HALLMARKED GOLD JEWELLERY

ఇప్పుడు నెల్లూరు పట్టణంలో
మొట్టమొదటి సారిగా భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని
బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (BIS) వారి
( అంతర్జాతీయ నాణ్యత & స్వచ్ఛతకు గ్యారంటీతో )
BIS హాల్ మార్క్‌డ్ 916 బంగారు ఆభరణములు
లభించు ఏకైక మెగా షోరూం

BUREAU OF INDIAN STANDARDS ( Approved by Govt. of India )

INTERNATIONAL STANDARD IN GOLD JEWELLERY the 916 shop | Collection g HALLMARKED GOLD JEWELLERY | WORLD GOLD COUNCIL

Available widest range of pure 916 Hall Marked Gold Jewellery.
Embedded with Daimonds, Rubies, Emeralds, Blue sapphires, Zircons etc.

**సరస్వతి పుత్రుల నిలయం - విజేతల మల్లెల హారం**
**విద్యార్థుల మదిలో దేవాలయం - సింహపురికే గర్వ కారణం**
**మన కృష్ణ చైతన్య విద్యాలయం**

| | | |
|---|---|---|
| B.Sc. యూనివర్శిటీ 1st Rank | : | డి.సౌజన్య |
| B.A. యూనివర్శిటీ 1st Rank | : | పి.దేవిక |
| B.Com. యూనివర్శిటీ 1st Rank | : | నికిష్ జైన్ |
| IIIB.C.A. యూనివర్శిటీ 1st Rank | : | ఎం.శ్రీలేఖ |
| M.Sc. Computer Science 1st Rank | : | పి.సంతోష్ |
| M.Sc. Stat Cet 1st Rank | : | పి.దేవిక |
| M.Sc. I.S. Cet 1st Rank | : | పి.ఓబుల్‌రెడ్డి |
| Best Mathematics Student Award | : | డి.వి.సుప్రజ |

ఇంకా ఇలా ఎన్నో.. మరెన్నో అద్భుత ఫలితాలు కృష్ణ చైతన్యకే స్వంతం

(Applications ఇవ్వబడుతున్నవి)

వివరములకు

**శ్రీ కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల**

(Affiliated to S.V. యూనివర్శిటీ)


మద్రాస్ బస్టాండు సెంటర్, నెల్లూరు. ఫోన్: 2312383, 2312382



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ
రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖామాత్యులు

**మీకు మీరే సాటి!**

జిల్లాలో తొలి మహిళా ఎమ్మెల్యే మీరే ...
వెంకటగిరి ఎమ్మెల్యేగా రెండవసారి ఎన్నికైన ఘనకీర్తి మీదే
జిల్లాలో మొట్ట మొదటి మహిళా మంత్రి మీరే
మీదైన ప్రత్యేక శైలిలో ప్రాథమిక విద్యా శాఖను
పరిమళింప జేయడం ఖాయం.
ఈ శుభ సమయాన శుభాకాంక్షలతో...



బుర్లా నాగార్జునరెడ్డి
నేదురుమల్లి యువసేన

# రాజ్యలక్ష్మమ్మ పదవీ బాధ్యతల స్వీకరణతో సమసిన సంక్షోభం

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2తేది ఉదయం అసెంబ్లీలో ముఖ్యమంత్రిని కలిసి తన రాజీనామా ఉపసంహరణ వార్త విన్పించి; ఆ వెంటనే శుభ ముహూర్తం చూసుకుని, సెక్రటరియేట్‌కు వెళ్లి తన కుర్చీలో ఆశీనురాలైనారామె. దీనితో రాష్ట్ర ప్రభుత్వాన్ని రచ్చకెక్కించిన రాజకీయ సంక్షోభం సమసిపోయింది. నిజానికామె 22తేది



తతిమా అందరు మంత్రులతో పాటుగా ప్రమాణ స్వీకారం చేశారు. కాని రాజభవన్ దాటకముందే నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి కేంద్రంలో మంత్రిత్వం రాకుండా తన ప్రమాణ స్వీకారాన్ని ఎరగా వాడారని అర్థమైంది. ఆ అయోమయంలో అప్పటికప్పుడు మంత్రిత్వానికి రాజీనామా గేకి పారేశారు. అది ఆవేశంతో తీసుకున్న నిర్ణయం కాదు; ఆలోచనతో వేసిన రాజకీయ ఎత్తుగడ. ఆమె మంత్రిత్వం వల్ల జనార్ధనరెడ్డికి కేంద్రంలో పదవి రాకపోవడమే కాదు; ఆయన రాజకీయ ప్రతిష్ఠకు కూడా భంగకరంగా పరిణమించడంతో ఆ నిర్ణయం తీసుకోక తప్పలేదు.

ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా అనుచర వర్గం వుంది. అందులో మంత్రిత్వానికి అర్హత కల్గి కూడా అవకాశం దక్కని వారు చాలా మంది వున్నారు. ఇటు ముఖ్యమంత్రితో కాని, అటు అధిష్టానంతో కాని వారి తరఫున దౌత్యం నెరపవల్సింది; పోరాటం చేయవల్సింది ఆయనే రాజ్యలక్ష్మమ్మ మంత్రిత్వం వారికి తప్పుడు సంకేతాలు ఇచ్చే ప్రమాదం ఏర్పడింది. తన భార్య పదవి కోసం తమను విస్మరించి, రాజీ పడ్డాడు అనే నింద భరించవల్సి వచ్చింది ఆయన. జనార్ధనరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక బలీయమైన శక్తిగా ఎదగడానికి కారణం - ఈ అనుచర వర్గమే. తనను నమ్ముకున్న వాడిని ఎట్టి పరిస్థితులలోనూ వదలి పెట్టడు అనే పేరు వుంది ఆయనకు. తనకు కేంద్రంలో ఈ రోజు పదవి రాక పోతే రేపు వచ్చి తీరుతుంది. కాని ఒకసారి అనుచరులలో విశ్వాసం క్షీణిస్తే తిరిగి రాబట్టుకోవడం చాలా కష్టం. దశాబ్దాల కష్టంతో నిర్మించుకున్న ఆ ప్రతిష్ఠ ఒక్క రోజుతో కోల్పోవల్సి రావడం వల్లనే అంతగా ఆందోళన చెందారాయన. ఆ ఉద్దేశంతోనే సోనియా గాంధీని కూడా ధిక్కరించి, రాజ్యలక్ష్మమ్మ చేత రాజీనామా పెట్టించారు. తాను తన భార్యకు మంత్రిత్వం ఇవ్వమని ఎవరినీ, ఏ దశలో అడగలేదని; ఎవరో కావాలని ఆ ప్రచారం సృష్టించారని; వారెవరో, ఎందుకోసం ఆ తప్పుడు పని చేశారో తనకు వివరణ ఇచ్చేవరకు రాజ్యలక్ష్మమ్మ రాజీనామా ఉపసంహారం జరగదని కేంద్ర నేతలకు కూడా తెల్పి చెప్పారు.

సాధారణ పరిస్థితులలో అయితే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆమె రాజీనామాను అన్ని రోజులు పెండింగ్‌లో పెట్టి వుండేవారు కాదు. ఒకటి రెండు రోజులు చూసి ఆమోదించి వుండేవారు. కాని జనార్ధనరెడ్డితో పేచీ కొరివితో తలగోక్కోవడం అని తెలుసు కాబట్టి వారం రోజుల పాటు రకరకాల రాయబారాలు నడిపారు. అవి విఫలం కావడంతో నేరుగా ఢిల్లీ వెళ్లి, జాతీయ నేతలకు పరిస్థితి నివేదించి వచ్చేశారు. ఢిల్లీ పెద్దలకు, జనార్ధనరెడ్డి గారికి మధ్య విస్తృత చర్చలు నడిచాయి. వాటి సారాంశం ఏమిటో మనకైతే తెలియదు కాని, రాజ్యలక్ష్మమ్మ గారు రాజీనామా ఉపసంహరణకు సిద్ధపడ్డారు. దానితో కథ సుఖాంతం అయ్యింది.

రాజ్యలక్ష్మమ్మ గారికి మంత్రిత్వం పూల కిరీటం కాదు. దానితో పాటుగా రాజకీయ పరమైన పెను సవాళ్లు జతగా కల్సి వచ్చాయామెకు. ఆమె నిన్నమొన్నటి వరకు జనార్ధనరెడ్డి గారి సతీమణిగానే అందరికీ పరిచయం. మొన్నటి ఎన్నికలలో మాత్రమే ఆమె తన స్వంత ప్రయత్నం, స్వంత ప్రతిష్టలతో గెలుపు సాధించారు. ఇప్పుడామె మంత్రిగా కూడా తన అస్తిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాల్సి వుంది. మంత్రిగా ఆమె తీరుకు, జనార్ధనరెడ్డి గారికి పోలిక పెట్టి తీరుతారు - జనం. దాన్ని భరించడం చిన్న పని కాదు. అనుక్షణం అప్రమత్తతతో వుంటే తప్ప దాన్ని మరుగున పరచడం సాధ్యం కాదు. జిల్లాలో సగం మంది ఎమ్మెల్యేలు మంత్రిత్వానికి అర్హత కల్గిన వారు; దాని కోసం ప్రయత్నాలు చేస్తున్న వారు. అంతే కాదు - రాజకీయంగా కూడా స్వతంత్రులు వారు. తమ అస్తిత్వం కోసం కాని, పనుల కోసం కాని, ఇతరత్రా కాని మంత్రిపై ఆధారపడవలసిన అవసరం లేని వారు. సమ స్థాయి కల్గిన ఇందరిని కలుపుకపోయి, సహకారం స్వీకరించడం కత్తిమీద సాము వంటి విద్య. దాన్ని నేర్పరితనంతో, ఓర్పుతో నెరవాల్సిన అవసరం వుంది ఆమెకు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో పుణ్యమా అని ప్రభుత్వం మీద చాలా ఆశలు పెంచుకుని వున్నారు జనం. వాటిని తీర్చడం మానవమాత్రులకు సాధ్యం కాదు. అట్లని వదిలేయడం రాజకీయంగా ఆత్మహత్యా సాదృశం. చేస్తున్నట్లే కన్పిస్తూ, ఏమీ చేయకుండా కాలం గడపవలసిన పరిస్థితి. ముఖ్యమంత్రి నుంచి పాలనా పరమైన సహకారం తీసుకోవడం కూడా చాలా సున్నితమైన సమస్య. అయితే రాజీనామా ఉపసంహరణ విషయం తెల్పడం కోసం తన దగ్గరకు వచ్చిన రాజ్యలక్ష్మి గారితో రాజశేఖరరెడ్డి గారు చాలా ఆప్యాయంగా మాట్లాడారని వినికిడి. తన పూర్తి సహకారం వుంటుందని హామీ ఇచ్చారట ఆయన.

బయటకు పెద్దగా కన్పడరు కాని, రాజ్యలక్ష్మమ్మ గారు కూడా రాజకీయ సాము గారడీలు తెలిసిన వారే. నలభై ఏళ్లకు పైగా జనార్ధనరెడ్డి సహచర్యం వుంది కదా ఆమెకు? వద్దనుకున్నా ఆయన విద్యలు ఎంతో కొంత వంటబట్టే వుంటాయి. వాటిని సక్రమంగా ప్రయోగిస్తే ఈ ఒత్తిడులు, పలుకుబడులు, పరిస్థితులు అధిగమించడం పెద్ద కష్టం కాక పోవచ్చు. ఏది ఏమైనా ఆమె రాజకీయ జీవిత వున్నతికి లభించిన మహదావకాశం ఇది. దీన్ని తన ఎదుగుదలకే కాక, జనార్ధనరెడ్డి గారి పేరు ప్రతిష్టలు నిల్పడానికి కూడా సద్వినియోగం చేయవలసిన బాధ్యత ఆమెపై వుంటుంది. అందులో ఆమె సఫలీకృతురాలవుతారనే ఆశిద్దాం.

> మంత్రిత్వం రాజ్యలక్ష్మమ్మకు పూల కిరీటం కాదు; దానితో పాటుగా రాజకీయపరమైన పెనుసవాళ్లు జతగా కల్సివచ్చాయి. మంత్రిగా ఆమె తీరుకు, జనార్దనరెడ్డి గారికి పోలికపెట్టి తీరుతారు జనం. దాన్ని భరించడం చిన్న పని కాదు.


Estd: 1979 Ph: 2324525, Cell: 98850 23223


సంఘమిత్ర విద్యాలయం

భక్తవత్సల నగర్, నెల్లూరు - 524 004

(ఆం.ప్ర. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యా సంస్థ)

LKG to 10th Class (Both Media)

S.S.C. 2004: SCHOOL TOPPERS




Above 500 23

MARCH 2004 S.S.C. RESULTS ANALYSIS

TOTAL APPEARED: 132, 1st Class : 100, 2nd Class : 18, 3rd Class : 4

అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

G.Leelavathi M.A.,(Psych), B.L., M.Ed., Director

K.Ravindra Reddy M.A.,(Litt.), B.L., M.Ed., Correspondent

# చెరగని స్థానం
# తరగని ఆధిక్యం

విద్యారంగంలో 1 నెం. శ్రీచైతన్య

**ఎంసెట్‌లో**
- స్టేట్ ర్యాంకులు
- బెస్ట్ ర్యాంకులు
- అత్యధిక ర్యాంకులు

ఏ కోణంలో చూసినా

**ఎంసెట్‌లో శ్రీచైతన్యయే నెం.1**

ఎంసెట్-2004

State 1st Rank

ENGINEERING



M. ARAVIND
H.T.No. 1517179

MEDICAL



S. SUREKHA
H.T.No. 3507312

ENGINEERING — STATE 2nd RANK



T. REVANTH KUMAR
H.T.No. : 1533379

ENGINEERING — STATE 4th RANK



K. KAUSHIK
H.T.No. : 1409244

MEDICAL — STATE 3rd RANK




VENKATA SURATH
H.T.No. : 4704511

MEDICAL — STATE 4th RANK



J. SARITHA
H.T.No. : 4602014

MEDICAL — STATE 5th RANK



S. MURALIDHAR
H.T.No. : 4504657

ENGINEERING — STATE 6th RANK



V. PRIYANKA
H.T.No. : 1560378

ENGINEERING — STATE 9th RANK



GOPINATH REDDY
H.T.No. : 1543262

MEDICAL — STATE 6th RANK



P. RAKESH REDDY
H.T.No. : 4604592

MEDICAL — STATE 7th RANK



PRUTHVI
H.T.No. : 3513311

MEDICAL — STATE 8th RANK



K. MEHAR RADHIKA
H.T.No. : 4704108

MEDICAL — STATE 9th RANK



B. TEJASWI
H.T.No. : 4605718

ఎంసెట్-2004

| ఇంజినీరింగ్ ర్యాంకుల విశ్లేషణ | |
|---|---|
| 100 లోపు అత్యుత్తమర్యాంకులు | 25 |
| 1000 లోపు ర్యాంకులు | 272 |
| 10000 లోపు ర్యాంకులు | 2497 |
| మొత్తం సీట్లు పొందగలవారు | 10824 |

షార్ట్‌టర్మ్ విద్యార్థుల వివరాలు పూర్తిగా ఇందులో జతచేయలేదు.

ఎంసెట్-2004

| మెడికల్ ర్యాంకుల విశ్లేషణ | |
|---|---|
| 100 లోపు అత్యుత్తమర్యాంకులు | 73 |
| 1200 లోపు ర్యాంకులు | 770 |
| రిజర్వేషన్ల ద్వారా | 598 |
| మొత్తం సీట్లు పొందగలవారు | 1368 |

షార్ట్‌టర్మ్ విద్యార్థుల వివరాలు పూర్తిగా ఇందులో జతచేయలేదు.

COURSES Both Media

**INTER**
- M.P.C with I.I.T(JEE)
- M.P.C with AIEEE and EAMCET
- Bi.P.C with EAMCET and JIPMER, AIIMS etc.,
- M.E.C with CA & ICWA Foundation

జూనియర్ ఇంటర్‌కు అడ్మిషన్లు జరుగుచున్నవి

**EAMCET-2005**
MEDICAL | ENGINEERING AIEEE+EAMCET
Both Media
INTENSIVE & LONG TERM

# శ్రీచైతన్య
నెల్లూరు
**కోచింగ్ సెంటర్స్**

**నెల్లూరు**
• బాలుర డేస్కాలర్స్ మరియు బాలుర రెసిడెన్షియల్ : శ్రీభారతి కాలేజ్‌క్యాంపస్, రామలింగాపురం, ఫోన్ : 2340935 • బాలికల రెసిడెన్షియల్ : రామలింగాపురం, ఫోన్: 5517666
• బాలికల డేస్కాలర్స్ : దండువారి వీధి, టౌన్‌హాల్ దగ్గర, ఫోన్ : 2320144 • కో-ఎద్యుకేషన్ డేస్కాలర్స్ : సంఘమిత్ర కాలేజ్ క్యాంపస్, గాయత్రినగర్, కరెంట్ ఆఫీస్ దగ్గర, ఫోన్ : 2347525.

• విజయవాడ • హైదరాబాద్ • విశాఖపట్నం • తిరుపతి • గుంటూరు • ఏలూరు • భీమవరం • రాజమండ్రి • కాకినాడ • మచిలీపట్నం • ఒంగోలు • తెనాలి • శ్రీకాకుళం • అమలాపురం • చిత్తూరు • అనంతపురం • నెల్లూరు




Registered : RN 1156 / 57
No. PMG / VJ / 9 - 8 / 03



# మీ మంత్రిత్వం
# జిల్లా చరిత్రలో "సువర్ణాక్షర లిఖితం"



స్వాతంత్ర్య మొచ్చాక జిల్లా నుంచి
ఎన్నికైన తొలి మహిళా ఎమ్మెల్యేగా
చరిత్ర సృష్టించారు.
జిల్లాలో తొలి మహిళా మంత్రిగా
నియుక్తులై అరుదైన కీర్తిని
మీ సొంతం చేసుకొన్నారు.
సమస్యలెదురైనప్పుడు ధీరోధాత్త
మహిళగా నిలచి సింహపురి
మహిళా తేజాన్ని రాష్ట్ర వ్యాపితం చేశారు.
ప్రాథమిక విద్యా శాఖామంత్రిగా
ఆ శాఖను తేజోవంతం చేయడంతోపాటు...
జిల్లా సమస్యలన్నీ పరిష్కరించి
చరిత్రలో మీ పేరు సార్థకం
చేసుకొంటారన్న నమ్మకం మాకుంది.
మీరు మరింత ఎత్తుకు
ఎదగాలని మనసారా కోరుకుంటూ...

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ
రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖామాత్యులు

తుంగా దయాకర్‌రెడ్డి
సంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు

తుంగా ఇందూధర్‌రెడ్డి
కాంగ్రెస్ నాయకులు

తుంగా గిరిధర్‌రెడ్డి
జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు.